ఐదేళ్లలో ఇదే అధమం.!

హెచ్‌ఎల్‌సికి ఆగిన నీరు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ అనంతపురం జిల్లాకు ప్రధాన సాగునీటి వనరుగా ఉంది. ఈ కాలువకు ఈ ఏడాది గడిచిన ఐదేళ్లలో అతి తక్కువ నీళ్లు వచ్చాయి. సాధారణంగా జనవరి మాసం వరకు వచ్చే నీరు ఈసారి నవంబర్‌లోనే ముగిశాయి. 15.926 టిఎంసిల నీటితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2018-19 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఏటా తుంగభద్ర నీరు ఆశాజనకంగానే జిల్లాకు వస్తూ వచ్చింది. ఈ సంవత్సరం ఎగువ భాగమైన కర్నాటకలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్షాలు సరిగారాని కారణంగా తుంగభద్ర డ్యామ్‌కు నీరు చాల తక్కువగా నీరొచ్చింది. అంతక మునుపు ఏడాది తుంగభద్ర డ్యామ్‌కు వచ్చిన నీరు 598.60 టిఎంసిల నీరు వర్షాల మూలంగా వచ్చింది. ఈ సంవత్సరం జూన్ నుంచి ఇప్పటి వరకు కలుపుకున్నా మొత్తం డ్యామ్‌కు చేరిన నీరు కేవలం 113.53 టిఎంసిలు మాత్రమే. డ్యామ్‌కు చేరిన పది సంవత్సరాల సగటుతో పోల్చినా చాలా తక్కువ నీరు వచ్చాయి. పది సంవత్సరాల సగటు తుంగభద్ర డ్యామ్‌కు 280.68 టిఎంసిలుంది. ఈ సంవత్సరం అందులో అంటే 140 టిఎంసిలు కూడా రాలేదు. దీంతో ఈ ప్రభావం అటు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, ఇటు తుంగభద్ర దిగువ ప్రధాన కాలువ రెండింటిపైనా పడింది. తుంగభద్ర డ్యామ్‌కు ఈ ఏడాది జూన్‌లో జరిగిన వాటర్ రివ్యూ మీటింగ్‌లో వర్షాలు ఈ ఏడాది తగ్గినా కనీసం 170 టిఎంసిల నీరైనా వస్తుందని సీజన్‌కు ముందు ఇంజనీర్లు అంచనా వేశారు. ఆ మేరకు జిల్లాకు వచ్చే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 26.828 టిఎంసిల నీరు ఇవ్వొచ్చని అంచనా వేశారు. ప్రధానంగా వర్షాలొచ్చే ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో తగినంత వర్షపాతం రాలేదు. దీంతో అక్టోబర్ 5వ తేదీన రెండవ వాటర్ రివ్యూ కమిటీ మీటింగ్‌లో నీటి లభ్యత ఆధారంగా లెక్కించి తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు 16.097 టిఎంసిలకే పరిమితం చేశారు.

నీటిని తీసుకునేందుకు ఆటంకాలు

హెచ్‌ఎల్‌సి నీటిని పూర్తి స్థాయిలో తీసుకోవడానికి అనేక ఆటంకాలు, సమస్యలొచ్చాయి. నీరు విడుదలైన తొలి రోజుల్లో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ గండ్లుపడటంతో మధ్యలో ఆపాల్సి వచ్చింది. ఆ రకంగా ఆపిఆపి తీసుకుంటూ పోవడంతో ఈ ఏడాది 15.926 టిఎంసిలతోనే నీటిని సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ డ్యామ్‌లలో నీటి మట్టం 15 టిఎంసిలకు తగ్గిపోవడంతో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నీరు తుంగభద్ర డ్యామ్‌లో అందే పరిస్థితి లేదు. దీంతో జిల్లాకు రావాల్సిన నీరు ఆగిపోయింది.

ఐదేళ్లలో అధమం..!

గడిచిన ఐదేళ్లలో చూసినప్పుడు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నీరు తక్కువగా ఈసారి వచ్చింది. 2016-17 సంవత్సరంలో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు వచ్చిన నీరు 10.731 టిఎంసిలు మాత్రమే. ఆ తరువాత 2017-18 సంవత్సరంలో 17.476 టిఎంసిలొచ్చాయి. 2018-19 సంవత్సరంలో 23.149 టిఎంసిలు, 2019-20 సంవత్సరంలో 27,134 టిఎంసిలు నీరొచ్చింది. గతేడాది అంతకు మునుపు ఏడాది అయితే గరిష్టంగా నీరొచ్చింది. 2020-21 సంవత్సరంలో 36.50 టిఎంసిలు రాగా, 2022-23 సంవత్సరంలో 36.50 టిఎంసిల నీరొచ్చింది. ఈ రెండు సంవత్సరాల్లోనూ జిల్లాలోనూ మంచి వర్షాలు రావడంతో ఎప్పుడూలేనంతగా జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు పొంగి ప్రవహించాయి. సుమారు వంద టిఎంసిల వరకు నీరు నదిలో వృథాగా పోయింది. ఈ ఏడాది వర్షాల్లేకపోవడంతో ప్రాజెక్టుల్లోనూ నీరులేక వెళవెళపోతున్నాయి. ఆయకట్టు రైతుల్లోనూ ఆందోళన నెలకొంది.

మీటర్ల ఏర్పాటు వేగవంతం..!

రైతులపై విద్యుత్ భారాల పిడుగు వేగవంతం అయ్యింది. వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం చకచకా అమలు చేయించేస్తోంది. శ్రీసత్యసాయి జిల్లా అగళి మండలంలో మోటార్లుకు మీటర్లు బిగించే కార్యక్రమానికి విద్యుత్ అధికారులు శ్రీకారం చుట్టారు. రైతులు మీటర్లను ఏర్పాటు చేయొద్దని వారిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకుండా వాటిని బిగించేసి వెళు_త్నారు. సోమవారం ఒక్క రోజే పి.బ్యాడిగెర పంచాయతీ కెంకర గ్రామంలో 16 మీటర్లను ఏర్పాటు చేశారు.

- వ్యవసాయ బోరుబావులకు మీటర్లు
- చకచకా కానిచ్చేస్తున్న అధికారులు
- అగళి మండలం పి.బ్యాడిగెరలో ఒకే రోజు 16 ఏర్పాటు
- రైతులు వారించినా పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వ నిర్ణయం అంటూ సమాధానం

ప్రజాశక్తి-అగళి

పి.బ్యాడిగెర పంచాయతీ కెంకర గ్రామానికి సోమవారం ఉదయం విద్యుత్ అధికారులు వెళ్లారు. వ్యవసాయ పొలాల వద్దకెళ్లి బోరుబావులకు మీటర్లను బిగించే కార్యక్రమాన్ని చేపట్టారు. కెంకర గ్రామంలో ఒక రోజులోనే 16 మీటర్లను బిగించేసి వెళ్లారు. చాలా మంది రైతులు పొలాల వద్ద లేకున్న సమయంలో వీటిని బిగించారు. కొంత మంది రైతులకు ఫోన్లు చేసి పొలాల వద్దకు పిలిపించారు. మీటర్లు బిగించొద్దు అంటూ రైతులు విద్యుత్ అధికారులను అడ్డుకున్నా వారు వినలేదు. ప్రభుత్వం, పైఅధికారుల నుంచి వచ్చిన ఆదేశం అంటూ రైతులు రంగనాథ్, శివన్న, లక్ష్మిదేవమ్మ, సన్నచిక్కన్న, తోపన్నతో పాటు 16 మంది పొలాల్లో వ్యవసాయ బోరుబావులకు మీటర్లను బిగించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మీటర్లను తీసుకుని వచ్చి బిగించేశారు. విద్యుత్ అధికారుల వద్ద ఏ రైతుల పొలాలకు మీటర్లు బిగించాలనే జాబితా మొత్తం ఉంది. సోమవారం నాడు అగళి మండలం పి.బ్యాడిగెర పంచాయతీ కెంకర గ్రామానికి వచ్చిన అధికారుల వద్ద మీటర్లు బిగించాల్సిన రైతుల జాబితా మొత్తం ఉంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల నెంబర్ ప్రకారం మీటర్లను బిగించేలా ఉన్నతాధికారుల నుంచి రైతుల పేర్లతో జాబితా వచ్చినట్లు విద్యుత్ అధికారులు చెబుతున్నారు. దాదాపు మండలంలోని అన్ని గ్రామాలకు ఇలాంటి జాబితా ఉన్నట్లు వారు చెబుతున్నారు.

విద్యుత్ కనెక్షన్ కట్ అవుతుందంటూ బెదిరింపులు..

వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగిస్తున్న సమయంలో పలువురు రైతులు విద్యుత్ అధికారులను నిలదీశారు. మీటర్లు వద్దంటూ వారించారు. అయినా విద్యుత్ అధికారులు వినలేదు. మీటర్లు బిగించుకోకుంటే విద్యుత్ కనెక్షన్ కట్ అవుతుంటూ బెదిరించారు. దీంతో రైతులు భయాందోళనకు గురయ్యారు. పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ కనెక్షన్ తొలగిస్తే తీవ్రంగా నష్టపోతామని భావించి పలువురు రైతులు ఏమీ చేయలేక నిస్సాహాకస్థితిలో ఉండిపోయారు.

వ్యవసాయ బోరుబావులకు ఏర్పాటు చేసిన మీటర్లను చూపుతున్న రైతులు లక్ష్మిదేవమ్మ, రంగనాథ్

రైతుకు ఉరితాడు

వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించడం అంటే రైతులకు ఉరితాడు బిగించడమే. ఇప్పటికే వర్షాభావంతో పంటలు లేక తీవ్ర దుర్భిక్షంలో ఉన్నాం. ఉన్న కొద్ది పాటి నీటి వనరులతో బోరుబావుల కింద పంటలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు సహకరించాల్సి పోయి ఇలా వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించడం అత్యంత దుర్మార్గమైన చర్య. ప్రభుత్వం తక్షణం దీనిపై స్పందించి బోరుబావులకు మీటర్లు బిగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

రంగనాథప్ప, చిక్కరాజు, అంజినప్ప,
రైతులు, పి.బ్యాడిగెరపంచాయతీ, కెంకర గ్రామం.

దుర్మార్గమైన ప్రభుత్వం

రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించి అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కనుమరుగు చేసే కుట్ర చేస్తున్నారు. ఇప్పటికే తీవ్ర కరువులో ఉన్న రైతులు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తే మరింత సంక్షోభంలో కూరుకుపోతారు. వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించి మారుమూల మండలం అయిన అగళిలో మీటర్లు బిగించే కార్యక్రమాన్ని చేస్తోంది. తక్షణం మీటర్లు బిగించే కార్యక్రమానికి స్వస్తి పలకాలి. లేకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

ఉమేష్, జెడ్పీటీసీ, అగళి మండలం

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేద్దాం : కలెక్టర్

క్రీడాకారుల రిజిస్ట్రేషన్, మస్కట్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఎం.గౌతమి పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌కు సంబంధించి క్రీడాకారుల రిజిస్ట్రేషన్, మస్కట్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 15 సంవత్సరాలు పైబడిన యువతను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించి, క్రీడల ప్రాముఖ్యతను తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే క్రీడా పోటీలను గ్రామీణ, వార్డు, మండల, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తోందన్నారు. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. ఇందులో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖోతోపాటు పోటీలేని క్రీడలు యోగా, టెన్నికాయిట్, మారథాన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీలు మొదటిగా గ్రామ/వార్డు స్థాయిలో తరువాత మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరుగుతాయన్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, ట్రోఫీలు, పతకాలు అందజేస్తామన్నారు. పోటీల నిర్వహణకు సంబంధించిన క్రీడా సామగ్రిని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అన్ని సచివాలయాలకు అందిస్తుందని చెప్పారు. ఇందులో పాల్గొనాలనే క్రీడాకారులు 15 సంవత్సరాలు పైబడిన పురుషుల, మహిళలు వారి సమీపంలోని సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ http://aadudamandhra.ap.gov.in/loginలోనూ రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. రిజిస్టర్ కోసం 1902 నంబర్‌కి కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కార్యాలయం డిఎస్డిఒ నరసింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారుల రిజిస్ట్రేషన్, మస్కట్ లోగోను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

జెఎన్‌టియు విద్యార్థినికి బాల గణపతి నాట్య నందీశ్వర అవార్డు

అభినందించిన ఉపకులపతి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటెక్ చదువుతున్న డి.రామలాలిత్యకు బాల గణపతి నాట్య నందీశ్వర అవార్డు వచ్చింది. చిత్తూరు జిల్లా కాణిపాకం వరశిద్ధి వినాయక ఆలయ ఆస్థాన మంటపంలో నిర్వహించిన 8వ జాతీయ నందీ పురస్కార ఉత్సవాల్లో బాల గణపతి నాట్య నందీశ్వర పురస్కార అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఉపకులపతి రంగజనార్ధన మాట్లాడుతూ శ్రీసాయి నాట్యాంజలి ఫైన్ ఆర్ట్స్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఇన్ అసోసియేషన్ విత్ మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లాంగ్వేజ్ అండ్ కల్చర్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 8వ జాతీయ నంది పురస్కార ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ కంప్యూటర్ సైన్సు విభాగం మొదటి సంవత్సరం చదువుతున్న డి.రామలాలిత్య బాల గణపతి నాట్య నందీశ్వర అవార్డును కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థినిని విసితోపాటు రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.సత్య నారాయణ, వైస్ ప్రిన్సిపల్ ఇ.అరుణకాంతి, సీఎస్‌ఈ విభాగాధిపతి కె.ఎఫ్.భారతి, సీఎస్‌ఈ విభాగం ఆచార్యులు అభినందనలు తెలిపారు.

జెఎన్‌టియు విద్యార్థినిని అభినందిస్తున్న విసి రంగజనార్ధన

సచివాలయాలతో ప్రజల చెంతకే సేవలు

స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-అనంతపురం

గ్రామ స్థాయిలో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైసిపి ప్రభుత్వం దరిచేరుస్తోందని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. కూడేరు మండలం పి.నారాయణపురంలో విద్యుత్ సబ్ స్టేషన్, గ్రామ సచివాలయం, ఆర్‌బికె, వైస్సార్ హెల్త్ క్లీనిక్ నూతన భవనాలను సోమవారం నాడు జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు 9 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు మరిన్ని సబ్ స్టేషన్లు నిర్మిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య, వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి ఇటు సంక్షేమం, అటు అభివద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. రైతుల కోసం గ్రామస్థాయిలో ఆర్‌బికెలను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, జడ్పిటిసీ అశ్విని, వైసిపి మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, సర్పంచి హనుమంతరెడ్డి, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ నిర్మలమ్మ, జెసిఎస్ కన్వీనర్ దేవేంద్ర, సింగిల్ విండో ఛైర్మన్ గంగాధర్‌తో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఛార్జిమెమోలు ఉపసంహరించుకోవాలి

యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనానికి విఘాతం కలిగించేలా ఇచ్చిన ఛార్జీమెమోలను తక్షణమే ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా అధ్యక్షులు లింగమయ్య అధ్యక్షతన యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక నేరాలు చేసేవారికి విధించే శిక్షలు ప్రయోగిస్తూ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోకుండా, పాఠశాలలో ఏ పొరపాటు జరిగినా ఉపాధ్యాయులనే బాధ్యులను చేయడం తగదన్నారు. విద్యార్థులకు చదువు రాకపోవడానికి కారణాలు విశ్లేషణ చేయకుండా, పాఠశాలలపై దాడి చేయడం తగదన్నారు. తక్షణం ఛార్జిమెమోలను ఉపసంహరించుకోకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అలాగే మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను వెంటనే నిర్వహించాలని కోరారు. మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అన్ని పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

యుటిఎఫ్ అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎస్‌వివి.రమణయ్య, జిల్లా అధ్యక్షులుగా వి.గోవిందరాజులు, జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి, ఎస్.సరళ, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.లింగమయ్య, జిల్లా కోశాధికారి ఎం.రాఘవేంద్ర, కార్యదర్శులు బి.జీ.ప్రమీల, వి.అర్జున్, ఎన్.హనుమంత రెడ్డి, పి.అబ్దుల్ వహాబ్ ఖాన్, బి.సంజీవ్ కుమార్, హెచ్.రవికుమార్, రఘురామయ్య, కె.శేఖర్, రాష్ట్ర కౌన్సిలర్‌లు సి.లింగమయ్య, వి.గోవిందరాజులు, ఎన్.దేవేంద్రమ్మ, పి.ఈశ్వరయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.సుబ్బరాయుడు, మెంబర్స్ వై.వెంకట్రామిరెడ్డి, ఎం.రాజేంద్ర, ఎన్.ఓబులేసు, ఎం.చిత్తప్ప, బి.గంగాధర్, జి.రామాంజనేయులు, జి.సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న యుటిఎఫ్‌నాయకులు

తాగు, సాగునీటి వనరులు పెంచాలి

- లేకుంటే ప్రజలు, రైతులకు మరిన్ని ఇబ్బందులు
- కరువు సహాయక చర్యలు చేపట్టాలి
- కలెక్టర్‌కు సిపిఎం వినతి

తాగు, సాగునీటి సమస్యలపై కలెక్టర్‌కు వివరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ఏర్పడిన కరువుతో ప్రజలు, రైతులకు తాగు, సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్ ఎం.గౌతమిని సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ జిల్లాలో దశాబ్దాలుగా నత్తనడకన నీటి వనరుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దీని వల్ల సాగు, తాగునీటి కోసం ప్రజలు, రైతులు అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఉన్న కష్టాలకు తోడు ఈ ఏడాది తీవ్రమైన కరువు నెలకొన్న నేపథ్యంలో నీటి సమస్య మరింత జఠిలం అయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. ముంచుకొస్తున్న కరువు, గ్రామాల్లో వ్యవసాయ పనులు లేక మొదలైన వలసలు ప్రజల కష్టాలకు అద్దం పడుతున్నాయన్నారు. జిల్లాలో రైతుసంఘం నాయకులు రైతులతో అక్టోబర్ 29వ తేదీన చర్చావేదిక నిర్వహించిందన్నారు. ఇందులో మేధావులు, సాగునీటిరంగ నిపుణులు పలు అభిప్రాయాలు, సూచనలు చేశారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా విడిపోయిన తర్వాత అనంతపురం జిల్లాకు నికరంగా 14.85 లక్షల సాగుభూమి ఉందన్నారు. ఇందులో స్థిరీకరించబడిన ఆయకట్టు 45,224 ఎకరాలు ఉందన్నారు. ఇందులో 2021-22లో సాగైన ఆయకట్టు భూమి కేవలం 4821 ఎకరాలు మాత్రమే అన్నారు. జిల్లాలో కేవలం 3.04 శాతం సాగుభూమికి మాత్రమే నీటి పారుదల సౌకర్యం ఉందన్నారు. రాష్ట్రంలోనే కాక దేశంలోనే అతితక్కువ వర్షపాతం కలిగిన అనంతపురం జిల్లాలో ఈ పరిస్థితి ఉండడం రైతాంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందన్నారు. కరువుకు నిలయం అయిన అనంతపురం జిల్లాలో కనీసం లక్ష ఎకరాలకైనా నమ్మకమైన నీటివనరులు లేకపోవడం విచారకరం అన్నారు. జిల్లాలో వ్యవసాయం బతకాలంటే కనీసం 30 శాతం భూమికి సాగునీటి వనరులు కల్పించాలని జాతీయ ఇరిగేషన్ కమిషన్ 1972లో సూచించిందన్నారు. 2004లో ఏర్పాటైన జయతిఘోష్ కమిషన్, 2009లో స్వామినాథన్ కమిషన్ నివేదిక, 2012లో ఐసిఎఆర్ న్యూఢిల్లీ కమిటీ ఇచ్చిన నివేదికతో సహా అందరూ అనంతపురం జిల్లాలో కరువులను పారదోలాలంటే నదీజలాలను మళ్లించాలని సిఫార్సు చేశారని గుర్తు చేశారు. ఈ సిఫార్సులు ఇప్పటికీ అమలుకు నోచుకోని పరిస్థితి ఉందన్నారు. ప్రధాన నీటి వనరుగా చేపట్టిన తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు అంతులేని నిర్లక్ష్యానికి గురువుతోందన్నారు. పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి నీటి విస్తరణకు అవసరమైన భూసేకరణ చేయకపోవడంతో 4, 5 టిఎంసిలకు మించి నిలువ చేసే పరిస్థితి లేదన్నారు. దీనిపై స్పందించి అవసరమైన భూసేకరణ జరిపి పూర్తి సామర్థ్యంతో నీటిని నిలువ చేయాలన్నారు. ఉంతకల్లు జలాశయ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. బిటి ప్రాజెక్టుకు జీడిపల్లి నుంచి మొదలు పెట్టిన ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. రైతు సామూహిక బిందు సేద్య పథకాలను పూర్తి చేయాలన్నారు. హంద్రీనీవా పంట కాలువల నిర్మాణం వెంటనే పూర్తి చేయాల్సుందన్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తీరని తాగునీటి సమస్య ఉందన్నారు. ఇందుకోసం జల్ జీవన్ పథకం సంపూర్ణంగా అమలు చేయాలన్నారు. చెరువులు, కుంటలను నీటి పారుదల కాలువతో అనుసంధానం చేయాలన్నారు. పెన్నా నదిని పునరుజ్జీవింప జేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలో జలవనరుల అభివృద్ధి పనులు, అడుగంటిన భూగర్భ జలాలు, తాగునీరు, సాగునీరు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, జిల్లా కమిటీ నాయకులు ఆర్‌వి.నాయుడు, ముస్కిన్, వలి తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం ఆపాలి

కలెక్టర్‌కు ఐద్వా నాయకుల వినతి

సెల్ టవర్ నిర్మాణంపై కలెక్టర్‌కు వివరిస్తున్న ఐద్వా నాయకురాళ్లు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, జిల్లా ఉపాధ్యక్షురాలు రామాంజనమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వి.నాయుడు డిమాండ్ చేశారు. విద్యారణ్య కాలనీవాసులో జనావాసాల మధ్య ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్ నిర్మాణం తక్షణమే ఆపాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఎం.గౌతమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ.నారాయణపురం పంచాయతీ సచివాలయం 5 పరిధిలోని విద్యారణ్యనగర్‌లో ఎల్.11/ బి.6 విద్యుత్ స్తంభం పక్కన టి కేశవరెడ్డికి చెందిన భవనంపై ప్రయివేట్ కంపెనీ సెల్‌టవర్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ ప్రాంతంలో అత్యధిక జనాభా వడ్డెర, దినసరి బెల్దారి, ఆటో తదితర రంగాలపై ఆధారపడి జీవిస్తున్న వారు అన్నారు. సెల్ టవర్ ఏర్పాటుపై భవనం యజమాని, పంచాయతీ సచివాల అధికారులు, కాలనీవాసులు ఎవరితోనూ ప్రయివేట్ కంపెనీ చర్చించకుండా ఏకపక్షంగా సెల్‌టవర్ నిర్మాణం చేయడం సరి కాదన్నారు. కాలనీవాసులు అనేకమార్లు అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ యాజమాన్యం బలవంతంగా సెల్ టవర్ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. సెల్ టవర్ ఏర్పాటు జరిగితే రేడియేషన్ వ్యాప్తి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతా అన్న భయాందోళనలో ప్రజలు ఉన్నారని, కాలనీవాసులంతా పేద మధ్యతరగతి కుటుంబాలే జీవిస్తున్నాయని తెలిపారు. సెల్ టవర్ నిర్మాణం వల్ల భవన యజమానికి అదే రూపంలో వచ్చే నగదు తప్ప, కాలనీ ప్రజలకు ఒరిగిందేమీ లేదని, తక్షణమే సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ ఎం.గౌతమి తక్షణమే సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని అనంతపురం తహశీల్దార్ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు యశోదమ్మ, పద్మ, పర్వీన్, కళావతి, లక్ష్మీదేవి, యశోదమ్మ, వరలక్ష్మి, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

హెల్తాఫీసర్ గంగాధర్‌రెడ్డి బదిలీ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ హెల్తాఫీసర్ గంగాధర్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఏడాది గడవకనే ఆయన తన మాతృశాఖకు బదిలీ చేయించుకుని వెళ్లారు. ఏరి కోరి తెచ్చుకున్న హెల్త్ ఆఫీసర్ స్వయంగా బదిలీ చేయించుకుని వెళ్లడం కార్పొరేషన్‌లో పాలనకు అద్దం పడుతోంది. కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగంలో హెల్త్ ఆఫీసర్ పర్యవేక్షణలో జరగాల్సిన పారిశుధ్య పనులను విభజించి ముగ్గురు అధికారులకు పనులు కేటాయించడంపై ఆయన అసంతృప్తితో ఉండిపోయారు. దీంతో ఇక్కడ కొనసాగడం ఇష్టం లేక మాతృశాఖ అయిన వైద్య ఆరోగ్య శాఖకు బదిలీ చేయించుకుని వెళ్లినట్లు సమాచారం. దీంతో కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం విభాగాధికారి లేకుండానే ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో కొనసాగనుంది. ఇప్పటికే ఇంజనీరింగ్ శాఖకు రెగ్యులర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఇన్‌ఛార్జి ఎస్ఇగా పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్మోహన్‌రెడ్డిని నియమించారు. ఆయన బాధ్యతలు సైతం స్వీకరించారు. అలాగే కార్పొరేషన్ లోని ప్రజారోగ్య విభాగం హెల్త్ ఆఫీసర్ బదిలీతో ఇన్‌ఛార్జిల పాలన కొనసాగనుంది.

In the court of the Prl.District Judge:Ananthapuramu
G.W.O.P.67/2023
(In The Matter Of Property Realating to the Minors 1.Shaik Gasti Sakeena Salsabeel, 2 Gasti Zaiba Safeena, 3.Gasti Tasneem Suhana)
Between:
Gasti Vaheeda Begum W/o Late Gasti Mahaboob Peera, D.No:18-463, Neeruganti Street, Ananthapuramu. ...Petitioner
And
Nil ...Respondant

ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై నెంబరు కేసులో మైనర్లు అయిన 1.Shaik Gasti Sakeena Salsabeel, 2 Gasti Zaiba Safeena, 3.Gasti Tasneem Suhana లకు సంబంధించిన భాగం ఆస్తిని బ్యాంకులో Mortagage చేయుటకు పర్మిషన్ కొరకు పై కోర్టులో అర్జీ దారురాలు అర్జీ దాఖలు చేసి యున్నారు. సదరు కేసు 15/12/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

SCHEDULE
Property situated in the RD and SRD of Anantapuramu and within the corporation limits of Anantapuramu;
ItemNo:1:.Item No:5 in the Partition deed Dt :25/5/2014

Wara No:	Sy.No:	D.No:	Asst.No
Old-12	1928	277-F1	4550
New-12		202	---
Present-18		463	1001011916

Bounded by: East-House belongs to N.Sanjappa and others; South-House belongs to S.M.Yusuf Sab; West-Place of N.Sanjeeva Reddy and others; North-Road;
Measurements:
East-West: Southern side: 30feet or 9.14 meters;
East-West: Northern side: 21 feet or 6.40 meters;
North-South: Eastern side: 68 feet or 20.72 meters;
North-South: Western side: 33 feet or 10.06 meters;
Total: 193.6 sq.yards;
Item No:2 Item No:6 in the Partition deed Dt :25/5/2014

Word No:	Sy.No:	D.No:	Asst.No
Old-12	1928	202-A	11863
New-12		462	1001011896
Present- 18			

A.C.0.01½ Cents in this House and Mahadi Bounded by: East-3 feet sandhu rastha; South-Huts of Pamisetty Sreeramulu; West-House belongs to Dadavall, Mahaboob Peera and sandhu; North-Road; Measurements: East-West: 16 feet or 4.88 meters; North-South: 34 1/2 feet or 10.23 meters; **Total: 61 sq.yards;**
Item No:3: Item No:1 in the Partition deed Dt :25/5/2014
Property situated in RD and SRD of Anantapuramu and within the corporation limits of Anantapuramu

Ward No:	T.S.No: Ac	D.No:	Asst.No:
Old-4	1939/8 paiki 0.07.45	519A	----
New-10	1940/1	442	15860
Present-15	1939/6 paiki 0.15, 0.22.45		

In this jonna veeraiah complex in this ground floor out of Sampoorna lodge in this Shop No:2 Bounded by: East-Shop No:3; South-reception of Sampoorna lodge; West-Shop No:1; North-5 1/2 feet plot form and after that drainage channel; Measurements: Eastern side: 18 1/4 feet or 5.56 meters; Southern side: 11.11 feet or 3.63 meters; Western side: 17 1/2 feet or 5.33 meters; Northern side: 11.11 feet or 363 meters;
Total: 214.5 sq.feets; Present D.No:15-639;
Item N0:4: Item No:2 in the Partition deed Dt :25/5/2014
Property situated in the RD and SRD of Anantapuramu and within the corporation limits of Anantapuramu;
Ward No:15; T.S.No:1951/2; Ac.2.98 cents; L.P.No:5/81 out of it Plot No:4; Ac.0.01.40 cents; D.No:15/438; Bounded by: East-80feet road; South-remaining site in the same plot; West-Plot No:1; North-Plot of Gurrarn Ramesh; Measurements: Eastern side: 11 1/2 feet or 3.50meters; Southern side: 56 1/4 feet or 17.14 meters; Western side: 10 1/2 feet or 3.20 meters; Northern side: 55 feet or 16.76 meters;
Total: 67.98 sq.yards;
Item No:5: Item No:3 in the Partition deed Dt :25/5/2014
Property situated In the RD and SRD of Anantapuramu and within the corporation limits of Anantapuramu;
Ward No:15; T.S.N0:1951/2; Ac.2.98 cents; L.P.No:5/81 out of it Plot No:4; Ac.0.01.43 cents; Bounded by: East-80feet road; South-remaining site in the same plot; West-Plot No:1; North-remaining site in the same plot; Measurements: Eastern side: 11 1/2 feet or 3.50meters; Southern side: 57 1/2 feet or 17.53 meters; Western side: 10 1/2 feet or 3.20 meters; Northern side: 56 1/4 feet or 17.14 meters; **Total: 69.51 sq.yards;**
Item No:6: Item No:4 in the Partition deed Dt :25/5/2014
Property situated In the RD and SRD of Anantapuramu and within the corporation limits of Anantapuramu;
Ward No:15; T.S.No:1951/2; Ac.2.98 cents palki Ac.1.94 cents; L.P.No:5/81 out of it Plot No:1; Ac.0.02.35 cents; or 0.009Hs; Bounded by: East-Houses of Dadavali and Mahaboob Peera; South-building In Plot No:3; West-House of Farooq; North-petrol bunk of Gurram Ramesh and compound Will of Jeevan Jyothi Hospital Measurements:Eastern side: 21 feet or 6.40 meters; Southern Side:46 feet or 14.02 meters;Western side:22 1/2 feet or 6.85 meters; Northern side: 49 1/2 feet or 15.09 meters; **Total: 111.16 sq.yards;**
Item No:7: Property situated In the RD and SRD of Anantapuramu and within the corporation limits of Anantapuramu;

Ward No:	T.S.No:	D.No:	Asst.No:
Old-12	1928 paiki	204-A	19734
New-12		18-465	1001011956
Present-18			

In this house and upstairs bounded by: East-Houses of Dadavali and Mahaboob Peera; South-Houses of Dadavali and Mahaboob Peera; West-House of Honnur swamy; North-Road; Measurements:
Eastern side: North-South: 30 feet or 9.14 meters; Southern side: East-West: 14 1/2 feet or 4.42 meters; Western side: North-South: 33 feet or 10.06 meters; Northern side: East-West: 7 1/2 feet or 2.29 meters; **Total:38.5 sq.yards;**
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఎ.సురేష్ కుమార్ అడ్వకేట్,
అనంతపురం, సెల్:9440204098

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : విప్ కాపు

డి.హీరేహాల్ : పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మురడి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైపిపి మండల కన్వీనర్ వనూరుస్వామి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వం పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందతున్నాయన్నారు. అంతేగాకుండా సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి హసీనాభాను, ఎంపిపి పవిత్ర, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

In the court of the IV th Addl.District Judge:Ananthapuramu
A.S.No:37/2023
Between:
P.Nabi Khan (Died) Rep by L.Rs, P.Hussain Khan and others ...Appellants
And
Bandi Krishna Murthy and others ...Respondants
Notice to Respondant No:6 and 8
R6: Kaddipudi Nazeer S/o Late Abdul Azeer Sab, R/at Buden Bhavi Street, Rayadurg,
R8: Golla Seena Father Name Not Known, Real Estate Broker, Buden Bhavi Street, Rayadurg,
పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 18/12/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of the court)
R.RAMAKUMAR, K.NAGARAJU
Advocates, Anantapuramu

In the court of the Hon'ble IV th Addl.District Judge:Ananthapuramu
I.A.No:285/2023 in C.M.A.No:08/2023
Between:
Gollapalli Vasudeva Reddy ...Petitioner/Appellant
And
1.Bella Adinarayana,
2.P.Narayana Swamy ...Respondants/Respondants
Notice to Respondant No:1 and 2
R1: Bella Adinarayana S/o B.Nadipi Narayana , R/at D.No:4-1305, Papampeta, Ananthapuramu Rural.
R2:P.Narayana Swamy S/o Late P.Pullaiah, R/at MIG-68,AP HB Colony,Ananthapuramu Town.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 15/12/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of the court)
P.KRISHNA SWAMY KUMAR, CIDDE GANGADHAR REDDY,
Advocates, Anantapuramu.
CELL:9440152733

In the court of the Hon'ble IV th Addl.District Judge:Ananthapuramu
C.M.A.No:08/2023
Between:
Gollapalli Vasudeva Reddy ...Petitioner
And
1.Bella Adinarayana,
2.P.Narayana Swamy ...Respondants
Notice to Defendant No:1
R1: Bella Adinarayana S/o B.Nadipi Narayana , R/at D.No:4-1305, Papampeta, Ananthapuramu Rural.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 15/12/2023 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of the court)
P.KRISHNA SWAMY KUMAR, CIDDE GANGADHAR REDDY,
Advocates, Anantapuramu.
CELL:9440152733

మహారాజశ్రీ రెండవ అడిషనల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాసు జడ్జి గారి కోర్టు (మొబైల్ కోర్టు), అనంతపురం
Cr.M.P.No.257/2023 in D.V.C.No.54/2017
Between:
వి.సుజాత ...వాది
ఎదిరి
యం.నాగభూషణం మరియు 5 ఇతరులు ...ప్రతివాదులు
1.పొట్టా పార్వతమ్మ W/o పొట్టా శివశంకరరెడ్డి లేట్
R2, R3,R4,R5,వ ప్రతివాదులకు నోటీసు
R2:యం.శివప్రసాద్ తండ్రి రుద్రప్ప, వయస్సు 61 సం॥లు, డోర్ నెం:4-1484, నియర్ ఆంజనేయస్వామి గుడి, పాపంపేట, అనంతపురం మండలం మరియు జిల్లా.
R3:సింగిడి సరస్వతి @ సరస్వతి, W/o విజయ్ మోహన్, హిందూ, వయస్సు 62 సం॥లు, డోర్ నెం:3/117, యస్.సి.కాలనీ, వి.కొత్తకోట విలేజ్, విడపనకల్ మండలం, అనంతపురం జిల్లా.
R4:భువనేశ్వరి W/o ఎన్.రంగస్వామి, హిందూ, వయస్సు 62 సం॥లు, R/o గణేష్ నగర్ పాపంపేట, అనంతపురం మండలం మరియు జిల్లా.
R5:పి.లక్ష్మీదేవి @ ధనలక్ష్మి, W/o T.V. దేవదత్, హిందూ, వయస్సు 62 సం॥లు, డోర్ నెం:1-10-249-2-4, అశోక్ నగర్ ఎక్స్టెన్షన్, బ్యాక్ సైడ్ ఆఫ్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, హైదరాబాద్.
ఇందుమూలంగా ప్రతివాదులు అయిన మీకు తెలియజేయడమేమనగా పై కోర్టు వారు పై కేసులో మీకు పలు మార్లు నోటీసులు పంపినను చురనందున ఈ ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఆదేశించి పై కేసును 15/12/2023వ తేదికి మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరి తేదినాడు ఉదయం 10:30 గం॥లకు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట పై కేసు మీ రోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది:15/12/2023
(కోర్టు వారి ఆదేశాల మేరకు)
శ్రీ.పి.నరసింహుడు,
శ్రీమతి వి.యల్.కామేశ్వరి,
వాదిపరం న్యాయవాదులు, అనంతపురం

బడుగుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

సాధికార బస్సుయాత్రలో మంత్రులు, ఎంపీలు

ప్రజాశక్తి-తాడిపత్రి

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే సిఎం జగన్ ధ్యేయమని మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, ఉషశ్రీచరణ్, ఎంపిలు నందిగామ సురేష్, తలారి రంగయ్య అన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో సామాజిక సాధికార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను అక్కున చేర్చుకుని, వారిస్థాయిని పెంచేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోంది ఒక్క సిఎం జగన్ మాత్రమే అన్నారు. చంద్రబాబు హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఎంత చులకనగా చూశారో, ఎన్ని అవమానాలు చేశారో చూశామన్నారు. చంద్రబాబు బడుగు, బలహీన వర్గాలను ఓటుబ్యాంకు రాజకీయాలకే పరిమితం చేశారని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సామాజికస్థాయి, ఆర్థిక ఉన్నతి పెంచిన అసలు సిసలైన ప్రజానాయకుడు జగనన్న అని కొనియాడారు. జగనన్న కటౌట్ పెడితేనే ఇంత మంది తరలివచ్చారంటే.. ఆయనపై మీకెంత అభిమానం ఉందో అర్థమవుతోందన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, వైఎస్సార్ రైతు భరోసా, సున్నావడ్డీ, ఉచిత పంటల బీమా, ఫించన్ కానుక, చేయూత, ఆసరా, నేతన్న నేస్తం, జగనన్న చేదోడు, ఆరోగ్యశ్రీ, కళ్యాణమస్తు, షాదీతోఫా వంటి పథకాలను ఎన్నో తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శంకర్ నారాయణ, ఆసిఫ్ ఖాన్, కాపు రామచంద్రారెడ్డి, నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, ఏడీసీసీ ఛైర్‌పర్సన్ లిఖిత, వైసిపి జిల్లా అధ్యక్షులు మహిళా నర్సింహయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న వైసిపి నాయకులు

'స్పందన' అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎం.గౌతమి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్‌సెల్‌కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ రకాల సమస్యలపై 308 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా, రీఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. పెండింగ్ ఉన్న అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు ఇచ్చేందుకు తరలివచ్చిన ప్రజలు

ముస్లిం శ్మశాన వాటికకు హద్దులు వేయాలి

పెద్దవడుగూరు మండల కేంద్రంలో ముస్లింకు చెందిన శ్మశాన వాటికకు హద్దులు చూపించాలని పెద్దవడుగూరు సిపిఎం నాయకులు, ముస్లిం ప్రజలతో వచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 2.85 ఎకరాలు ముస్లింల స్మశాన వాటిక ఉందని, హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వలి, ముస్కిన్, సిపిఎం పెద్దవడగూరు మండల కమిటి సభ్యులు హుస్సేన్‌పీరా, దస్తగిరి, దౌలా, హుస్సేన్‌పీరా, నూర్ మహమ్మద్, చంటి, సులేమాన్, రఫీ, బాబ్జీ, గఫూర్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-కుందుర్పి

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వడ్డేపాళ్యం గ్రామంలో 'బాబు షూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం పారిశ్రామికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. అభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి' అక్కడే అన్న చందంగా ఉందన్నారు. కావున రానున్న ఎన్నికల్లో చంద్రబాబును సిఎంను చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, మహిళలు ఉన్నం లక్ష్మీదేవి, ఉన్నం వరలక్ష్మి, ఉన్నం వాణి, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

శింగనమల : టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పెరవలి గ్రామంలో 'బాబు షూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మారుతీనాయుడు, దాసరి గంగాధర్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, సాదిక్‌వలి, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో నాయకులు

చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి

బకాయిల వసూళ్లలో వివక్ష తగదు

వార్డ్ మెంబర్ పాటిల్ నిరంజన్‌గౌడ్

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీకి సంబంధించి బకాయిల వసూళ్లలో సామాన్యులకు ఓ న్యాయం, ప్రజాప్రతినిధులకు మరోన్యాయం చేయడం తగదని వార్డు మెంబర్ నిరంజన్‌గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉరవకొండ పట్టణ పరిధిలో ఉప సర్పంచిగా కొనసాగుతున్న వన్నప్ప 2020-2021 సంవత్సరానికి సంబంధించి పంచాయితీకి ఆదాయం చేకూర్చే షీల్డ్ టెండర్లలో గొర్రెలు, మేకల మార్కెట్‌కు సంబంధించిన టెండర్ రూ.3.10లక్షలకు దక్కించుకున్నాడన్నారు. ఈ నేపథ్యంలో టెండరుకు డిపాజిట్ రుసుం రూ.1.50లక్షలు తప్ప మిగిలిన రూ.1.60లక్షలను ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. అదే చిన్నా, చితక ప్రజలు, వ్యాపారులు గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నుకానీ, లైసెన్సు ఫీజు కానీ నిర్ణీత సమయంలో చెల్లించకపోతే వారి ఇంటి ముందు చెత్త వేసి మరీ వసూలు చేస్తారన్నారు. అంతేగాకుండా పంచాయతీ ప్రజాప్రయోజనాల నిమిత్తం ఉండే (పబ్లిక్ పర్పస్) స్థలం సర్వే నెంబర్ 598/బి ఎల్‌పి నెంబర్ 153/88లో ప్రస్తుత మార్కెట్ విలువ దాదాపు రూ.50లక్షల స్థలాన్ని అక్రమంగా విక్రయించారన్నారు. మోసపోయిన బాధితుడు 1-4-2023 తేదీన ఉప సర్పంచి వన్నప్పపై 420 కేసు ఎఫ్ఐఆర్ నెంబర్ 49/2023 కేసు నమోదు చేయించాడన్నారు. ఈ విషయాలపై పలుమార్లు సాధారణ సమావేశంలోను, అర్జీ రూపంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి ఉప సర్పంచి వన్నప్ప బకాయి పడిన రూ.1.60లక్షలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

వివరాలను వెల్లడిస్తున్న వార్డ్ మెంబర్ పాటిల్ నిరంజన్‌గౌడ్

జాతీయ క్విజ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నార్పల విద్యార్థిని సత్తా

నార్పల : దేశవ్యాప్తంగా జరిగిన లీడ్ క్విజ్ ఛాంపియన్స్ కాంపిటీషన్‌లో నార్పల సరస్వతీ విద్యామందిరంలో 6తరగతి చదువుతున్న ఎస్.సుహానా సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ క్విజ్ ఛాంపియన్స్ కాంపిటీషన్‌లో దేశవ్యాప్తంగా లక్ష మంది విద్యార్థులకుపైగా పాల్గొన్నారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన షేక్‌సుహానాను పాఠశాల యాజమాన్యం సంజీవరెడ్డి, రమాదేవి, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరెడ్డి, కోఆర్డినేటర్ స్నేహ, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు.

నేడు ప్రత్యేక బడ్జెట్ సమావేశం

గుత్తి : మున్సిపల్ కార్యాలయంలోని సభా మందిరంలో మంగళవారం మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ జి.శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బడ్జెట్ సమావేశానంతరం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కౌన్సిల్ సమావేశానికి సభ్యులు, మున్సిపాలిటీలోని అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలన్నారు.

18న చలో ఢిల్లీ : మాలమహానాడు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కమిటీ వేస్తామని ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ వచ్చేనెల 18న మాల మహానాడు ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించను న్నట్లు మాల మహానాడు రాష్ట్ర నాయ కులు ఎం.ఓబులేసు తెలిపారు. సోమవా రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా పాలకులు, రాజకీయ పార్టీలు వ్యవహరించడం అన్యాయంగా ఉందన్నారు. ఎన్నికల ప్రయోజనాల కోసమే ప్రధాని మోదీ వర్గీకరణపై కమిటీ వేస్తామని ప్రకటించారన్నారు. వర్గీకరణ అంశాన్ని ప్రతఘటిస్తూ 18న ఢిల్లీలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల అధినేతల కలిసి వర్గీకరణ నిలుపుదలకు మద్ధతు కూడగతామన్నారు. మాలలు ఐక్యంగా ఉండి జాతీయ కమిటి పిలుపును పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సుగమంచి శ్రీనివాసులు, గడ్డం ముత్యాలప్ప, ఉరుము రాముడు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

బంగారు నెక్లెస్ రికవరీ

గుత్తి : పోగొట్టుకుపోయిన బంగారు నెక్లెస్‌ను అనతి కాలంలోనే రికవరీ చేసి సోమవారం బాధితులకు అందజేసి గుత్తి సీఐ నిజాయితీని చాటుకున్నారు. బాధితుల వివరాల ప్రకారం.. స్థానిక మండలంలోని యంగన్నపల్లికి చెందిన రైతు సి.వెంకటనాయుడు, అతని భార్య లక్ష్మీదేవి 15 రోజుల క్రితం బంధువుల శుభకార్యం నిమిత్తం ద్విచక్ర వాహనంలో గుత్తికి బయలుదేరారు. మార్గమధ్యంలో లక్ష్మీదేవి తన మెడలో ఉన్న 25 గ్రాముల బంగారు నెక్లెస్ తప్పిపోయింది. దాంతో దంపతులిద్దరూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఐ ఎం.వెంకటరామిరెడ్డి చాకచక్యంగా వ్యవహరించి పోయిన బంగారు నెక్లెస్ ను రికవరీ చేసి బాధితులకు ఇచ్చారు. పోయిన నెక్లెస్ రికవరీ చేసి తమకు అందజేసిన సీఐకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. రికవరీలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐకు యంగన్నపల్లి సర్పంచి పి.భరత్ కుమార్, కమ్మ సేవా సంఘం అధ్యక్షుడు గోరంట్ల నాగరాజుతోపాటు పలువురు అభినందనలు తెలిపారు.

జూడో పోటీల్లో 'ఎవిఆర్' క్రీడాకారుల ప్రతిభ

ఉరవకొండ : అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఈనెల 25 నుంచి 26వ తేదీ వరకూ నిర్వహించిన ఆర్డీటీ జూడో లీగ్ జోనల్ లెవెల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఉరవకొండ ఎవిఆర్ పాఠశాల క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనపరచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ విక్రమ్ బాబు, జూడో కోచ్ పురుషోత్తం తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక పాఠశాల ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ పోటీల్లో 12 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొనగా ఉరవకొండ జూడో క్లబ్ తరపున ఎవిఆర్ స్కూల్ విద్యార్థులు పాల్గొని మూడు బంగారు పతకాలు, రెండు సిల్వర్, మూడు బ్రాంచ్ పతకాలను సాధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎవిఆర్ స్కూల్ పిఇటి కళ్యాణ్, టీచర్ ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

101 బిందెలతో జలాభిషేకం

శింగనమల : కార్తీకమాసం 2వ సోమవారాన్ని పురస్కరించుకుని మండలంలోని చిన్న జలాలపురం గ్రామంలో దొన రామేశ్వరస్వామికి 101 బిందెలతో జలాభిషేకం చేశారు. ముందుగా ఆలయ అర్చకులు సుబ్బరంగయ్య స్వామి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

క్రీడాకారునికి 'దండు' అభినందన

శింగనమల : రాష్ట్రస్థాయి అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 2వస్థానంలో నిలిచిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇమ్రాన్‌అలీకి టిడిపి అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రోత్సహించి ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఇమ్రాన్‌అలీ భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

సిఐ తిప్పయ్యకు సన్మానం

ఉరవకొండ : ఉరవకొండ అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన యం.తిమ్మయ్యను ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, యువనేత భీమిరెడ్డి అభిమానులు సోమవారం పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు బొంబాయి సెట్ మైను, ఆర్కట్ జిలాన్, 9వ వార్డు మెంబర్ చేజాల ప్రభాకర్, అమీన్, ఆన్సర్, నబిరసూల్, శర్మాస్, డిష్ శీనా, శాషు, తదితరులు పాల్గొన్నారు.

కడ్లే గౌరమ్మ ఉత్సవాలకు వితరణ

ఉరవకొండ : విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొలువైన కడ్లే గౌరమ్మ ఆలయంలో జరిగే ఉత్సవాలకు విద్యుత్ దీపాలంకరణ కోసం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వితరణ అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి దాదాపు 28ఏళ్ల నుంచి విద్యుత్ దీపాలంకరణ, ఇతర సామగి కోసం ఆర్థికసాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేంద్ర, ఎర్రస్వామి, అజయ్, నాగేంద్ర, రాజు, ఎల్లప్ప, వైసిపి నాయకులు మాలింగ, సుంకన్న, రామకృష్ణ, ఓబులేసు, షబ్బీర్, జింగిల్ వన్నూర్‌స్వామి, మంజు, పుండుకూరు సుంకన్న, శ్రీనివాసులు, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

రాయదుర్గం : ఎయిడ్స్ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన, హెచ్ఐవి పరీక్షలు ఎక్కడ చేస్తారు.. వ్యాధిగ్రస్తులకు ఎఆర్‌టి మందులు ఎక్కడ దొరుకుతాయి.. హెచ్ఐవి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఎలా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్, అధ్యాపకులు ప్రభాకర్, మాస్ ఎడ్యుకేషన్, ఆర్గనైజేషన్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

బహుజనుల న్యాయవాదుల జిల్లా అధ్యక్షురాలిగా పద్మావతి

కుందుర్పి : గుంటూరులో జరిగిన న్యాయవాదుల సదస్సులో బహుజనుల న్యాయవాదుల అనంతపురం జిల్లా అధ్యక్షురాలిగా కుందుర్పి మండలానికి చెందిన అడ్వకేట్ పద్మావతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పద్మావతిని ఎంపిపి కమల నాగరాజు అభినందించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ కుందుర్పి మండల వాసి జిల్లా బహుజనుల న్యాయవాదుల అధ్యక్షురాలిగా ఎన్నికవడం సంతోషకరమన్నారు. అభినందించిన వారితో సర్పంచి మారుతీశ్వరి రామమూర్తి, ఎనములదొడ్డి సర్పంచి మహదేవమ్మ, జంబుగుంపల సర్పంచి గంగాధర్, మాజీ జడ్పిటిసి రాజగోపాల్, వార్డ్‌మెంబర్ దుర్గమ్మ, స్కూల్ కమిటీ ఛైర్మన్ నాగేంద్ర, దళిత కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్య కళాశాలలో రక్తదాన శిబిరం

బుక్కరాయసముద్రం : మండలంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి క్యాండెట్ల అధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు సిద్ధార్థరెడ్డి, బాలాజీ, యోగేంద్ర, శ్రీనివాసులు, తదితరులు రక్తదానం చేశారు. అలాగే ఆంధ్ర ఎన్‌సిసి బెటాలియన్ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాండేట్ల ప్రిన్సిపల్ సత్యనారాయణ, డైరెక్టర్ రామ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి

అనంతపురం : జిల్లాలో కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విభాగం జిల్లా అధికారిణి డాక్టర్ అనుపమ జేమ్స్ అన్నారు. సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో కుష్టువ్యాధి సిబ్బందితో నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న శిబిరాల్లో సంబంధిత డిప్యూటీ పారామెడికల్ అధికారులు పాల్గొని కుషువ్యాధిపై వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివారెడ్డి, పారామెడికల్ అధికారి నాగన్న, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యూటీ పారామెడికల్ అధికారి సూర్యప్రకాష్, రాముడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు 'సాయి విజ్ఞాన్' విద్యార్థులు

అనంతపురం : నగరంలోని 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ఆర్డీటీ జోనల్ లెవల్ జూడో ఛాంపియనిషిప్-2003లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జోనల్ లెవల్‌లో చక్కగా ప్రతిభ కనబరిచిన కౌశిక్‌చౌదరి, శివకుమార్ యాదవ్, శ్రీకాంత్, వరుణ్, గణేశ్, రోహిత్, వివేకానంద, సాయినాథ్‌రెడ్డి, కిషోర్‌నాయక్, శివశంకర్‌రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈమేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు కరుణాకర్‌బాబు, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు లావన్యారామ్, పాఠశాల పిఇటి వన్నూరుస్వామి, తదితరులు అభినందించారు.

శ్మశానవాటికకు స్థలం చూపాలని వినతి

బొమ్మనహాల్ : మండలంలోని కొలగానహళ్లి గ్రామంలో శ్మశాన వాటిక చూపాలని పలువురు దళితులు తహశీల్దార్ శ్రీనివాసును కోరారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ గ్రామంలో సుమారు వంద దళిత కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. అయితే కొన్నేళ్లుగా శ్మశాన వాటిక లేకపోవడంతో ఎవరైనా చనిపోతే పగరికల ఒడ్డున పూడ్చేవారన్నారు. ప్రస్తుతం ఆ పరివాహ ప్రాంతంలో భూములు సాగులోకి రావడంతో కేవలం ఐదు సెంట్ల స్థలం మాత్రం మిగిలిందన్నారు. కావున ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు శ్మశాన వాటిక చూపాలని కోరారు.